దృష్టి మళ్లించి సెల్‌ఫోన్ చోరీ..

వెంగళరావునగర్, జూన్ 19 : ఓ వ్యక్తి దృష్టి మళ్లించి ఫోన్ ఎత్తుకెళ్లారు. ఈ ఘట న మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చేటుచేసుకున్నది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ చింత ల్ బస్తీకి చెందిన ప్రైవేటు ఉద్యోగి జి.బలరాం మంగళవారం అమీర్‌పేట్ మైత్రీవనం స్వర్ణ జయంతి కాంప్లెక్స్‌కు వచ్చాడు. అనంతరం జీడిమెట్లకు వెళ్లేందుకు బస్‌స్టాప్ వద్ద నిలుచున్నాడు. గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి మీరు ఎక్కడికి వెళ్లాలని అడగగా జీడిమెట్లకు వెళ్లాలని చెప్పాడు. నేను కూడా అక్కడికే వెళ్తున్నానని చెప్పి బైక్‌పై ఎక్కించుకున్నాడు. మార్గం మధ్యలో మూసాపేట వద్ద బైక్ ఆపి.. నా ఫోన్ బ్యాటరీ అయిపోందని బలరాంను ఫోన్ ఇవ్వాలని అడిగి తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం

రేవతమ్మ(ఫైల్)

హిమాయత్‌నగర్, జూన్ 19 : ఇంటినుంచి కూలి పనికి వచ్చిన ఓ మహిళ అదృశ్యమైంది. ఈ సంఘట న నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై షఫీ వివరాల ప్రకారం ..ఉప్పుగూడలో నివా సం ఉండే కాశయ్య, రేవతమ్మ(34) దంపతులు ఈ నెల 18న నారాయణగూడలోని వెంకటేశ్వరకాలనీలో ఓ భవన నిర్మాణ పనులు చేసేందుకు వచ్చారు. కాగా.. వాష్ రూంకు వెళ్లి వస్తానని వెళ్లిన రేవతమ్మ తిరిగిరాలే దు. ఆందోళన చెందిన భర్త కాశ య్య.. చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై షఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యూసుఫ్‌గూడ సర్కిల్‌కు 150 ట్రాలీ బిన్స్

- పారిశుధ్య సిబ్బంది విధిగా ట్రాలీలను వినియోగించాలి..
- ఎస్‌డబ్ల్యూఎమ్ డీసీ వేణుగోపాల్ రెడ్డి

డీసీ, ఏఎంఓహెచ్‌లతో ట్రాలీబిన్స్ అందజేస్తున్న ఎస్‌డబ్ల్యూఎమ్ డీసీ వేణుగోపాల్ రెడ్డి

జూబ్లీహిల్స్,జూన్19: ప్రజలకు అసౌకర్యం కలుగకుండా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఎస్‌డబ్ల్యూఎం శేరిలింగంపల్లి జోనల్ డీసీ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో డీసీ సేవా ఇన్లాపత్‌తో కలిసి ఆయన జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్‌కు 150 ట్రాలీబిన్స్ అందజేశారు. రోడ్లను శుభ్రం చేస్తున్నప్పుడు పారిశుధ్య సిబ్బంది విధిగా ట్రాలీలు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ హెచ్ డాక్టర్ కవిత, శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెత్తను ట్రాలీ బిన్స్‌తో ఎత్తివేయాలి ..

రోడ్లపై చెత్త కనబడకుండా ఎప్పటికప్పుడు ట్రాలీ బిన్స్‌తో ఎత్తివేయాలని ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత పేర్కొన్నారు. రోడ్లను శుభ్రం చేస్తూ చెత్త కుప్పలు రోడ్లపై ఉండకుండా ఊడ్చిన వెంటనే అందులో వేసుకుని వెళ్లాలని సూచించారు. దీంతో పారిశుధ్య నిర్వహణ సులువుగా మారడమే కాక పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు.

జీవీపీలు పూర్తిగా తొలగించాలి ..

గార్బేజ్ వనరబుల్ పాయింట్లు పూర్తిగా తొలగించాలని డీసీ సేవా ఇన్లాపత్ ఎస్ఎఫ్ఏలను ఆదేశించారు.బుధవారం జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నిరోధించేందుకు జీవీపీలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. ఈ నెలాఖరులోగా వందశాతం జీవీపీలను తొలగించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.


లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బండ్లగూడ, జూన్ 19: ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ తాసీల్దార్ కార్యాలయంలో ఆయన.. అర్హులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 913 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ బొమ్మ రాములు, నాయబ్ తాసీల్దార్ క్రాంతికుమార్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలకు చెక్ పెట్టాలి..

యూసుఫ్‌గూడ సర్కిల్ అధికారులతో సమావేశమైన జడ్సీ స్నేహ శబరీష్

జూబ్లీహిల్స్, జూన్ 19 : వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని.. సమన్వయంతో సమస్యలకు చెక్ పెట్టాలని జడ్సీ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. బుధవారం శేరిలింగంపల్లిలోని జోనల్ కార్యాలయంలో యూసుఫ్‌గూడ సర్కిల్ అధికారులు, మాన్‌సూన్ బృందాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మాన్‌సూన్ ప్రారంభమైనందున నాలాలు, డ్రైన్‌లు, మ్యాన్ హోళ్ల వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. వాటిలో వ్యర్థాలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వ ప్రాంతాల్లో చేపడుతున్న నివారణ చర్యలను ఎప్పటికప్పుడు నివేదించాలని.. వర్షపునీరు నిలువకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. పూడికతీతకు ఇబ్బందులు లేకుండా నాలాలపై ఆక్రమణలు తొలగించాలని.. ట్రాఫిక్ సమస్యలు రాకుండా సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ రాజ్‌కుమార్, డిప్యూటీ ఈఈలు రామచంద్రరాజు, శ్రీరాములు, ఏఈలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు

కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఢిల్లీ నుంచి తెలంగాణకు రాగా బుధవారం ఆయన నివాసం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. *– శంషాబాద్ రూరల్, జూన్ 19*

దోమలు వృద్ధి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణ పనులు పరిశీలిస్తున్న చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు

జూబ్లీహిల్స్, జూన్ 19 : ఒక్క దోమతో వందలాది దోమలు పుడతాయని.. దోమలు వృద్ధి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో దోమల నివారణకు చేపడుతున్న మాస్ డ్రైవ్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. దోమకాటు అత్యంత ప్రమాదకరమని.. ఇంటిలో నిలువ ఉన్న నీటిలో ఇవి ఎక్కువగా వృద్ధి చెందుతాయన్నారు. ఇంటితోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నీరు నిలువ ఉన్న హాట్ స్పాట్‌లలో దోమల నివారణకు మందు పంపిణీ పనులు, పాత వస్తువులలో నిలువ ఉన్న నీటి తొలగింపు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ సావిత్రి, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కుమెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, వచ్చే నెల 1లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చేనెల 3లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం

మియాపూర్, జూన్ 19: మురుగు నీరు లీకై రోడ్లపైకి చేరి తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని, తాగునీరు సరిగా సరఫరా కాకపోవటంతో ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ విన్నవించారు. కాగా స్థానికులతో కలిసి బుధవారం సమస్యాత్మక ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. లైన్ల విస్తరణకు అదనపు నిధులు మంజూరు చేయించి పనులను చేపడతామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాను మరింతగా పెంచాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య పరిస్థితులను మరింత మెరుగు పరచాలని సిబ్బందిని కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఝాన్సి, రవికుమార్, రవీందర్ రెడ్డి, నాగరాణి, నర్సింహులు, శివ, మల్లేశ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ఖైరతాబాద్, జూన్ 19 : లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎంఎస్‌మక్తాకు చెందిన అనిల్ బిరాదర్ (40) కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పని వెళ్లి తిరిగి వస్తూ ఎర్రమంజిల్‌లోని రెడ్‌రోజ్ హోటల్ ఎదురుగా రోడ్డు దాటుతుండగా, లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనిల్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య లక్ష్మి బాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్తీవాసుల పోరాటంతో కబ్జాకు చెక్..

శ్రీరాంనగర్‌లోని ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

బంజారాహిల్స్, జూన్ 19: బంజారాహిల్స్ రోడ్ నం. 12 శ్రీరాంనగర్‌లో ప్రభుత్వ స్థల ఆక్రమణను అడ్డుకునేందుకు బస్తీవాసులు చేపట్టిన పోరాటం ఫలించింది. సుమారు 40ఏళ్లుగా ఖాళీగా ఉన్న సుమారు 400 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల కొంతమంది ఆక్రమించుకునేందుకు యత్నించగా బస్తీవాసులందరూ ఏకమై ప్రతిఘటించారు. బస్తీవాసుల అవసరాలకు తప్ప ప్రైవేటు వ్యక్తులను స్థలంలోకి రానిచ్చేది లేదంటూ బస్తీవాసులు ఆందోళన చేపట్టారు. దీంతో షేక్‌పేట మండల తాసీల్దార్ అనితారెడ్డి సూచనల మేరకు అధికారులు బుధవారం స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. బస్తీవాసుల ప్రయోజనం కోసం మాత్రమే దీన్ని ఉపయోగించేలా చూస్తామని తెలిపారు.

నాలా పూడికతీత పనుల పరిశీలన

వెంకటేశ్వరకాలనీ డివిజన్, దేవరకొండబస్తీలో బుధవారం కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి పర్యటించి.. నాలా పూడికతీత పనులను పరిశీలించారు. బస్తీలోని హనుమాన్ దేవాలయం వద్ద వరదనీటి కాలువలో పూడిక నిండిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో వర్షాలు రాకముందే పనులు పూర్తిచేయాలని కార్పొరేటర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ మణిపాల్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.
– బంజారాహిల్స్,జూన్ 19

పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీనే..

వేడుకల్లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నాయకులు

జూబ్లీహిల్స్,జూన్19 : దేశంలో పేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని బుధవారం రహ్మత్‌నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.

21న సుచిత్రలో అంతర్జాతీయ యోగా శిబిరం

కుత్బుల్లాపూర్, జూన్ 19: ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుచిత్ర చౌ రస్తాలో ఉచిత యోగా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు శివహోం యోగా పరిశోధన కేంద్రం నిర్వాహకుడు కె.రవీందర్‌రాజు తెలిపారు. ఉదయం 5.45 నుంచి సాయంత్ర 7.25 గంటల వరకు జరిగే యోగా శిక్షణలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని, వివరాలకు 93963 78418 ను సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని ది పార్క్ హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మాగ్నెటిక్ బ్రాండ్ సదస్సును ఆర్టరీ ఇండియా, లగ్జరీ బ్రాండ్ స్టోరీ క్రాఫ్ట్స్‌మెన్ వ్యవస్థాపకుడు అర్విందర్ విజయ్ మోహన్, ఫిక్కీ చైర్‌పర్సన్ ప్రియా గజ్జర్‌తో కలిసి ప్రారంభించారు. వివిధ ఉత్పత్తుల గురించి మాట్లాడుతూ ..లగ్జరీ సెగ్మెంట్‌లో భారతీయ బ్రాండ్‌లు రాణించకపోవడానికి కారణాలను ఆయన వివరించారు. భారతీయ బ్రాండ్లు అసలైనవి అయినా నాణ్యతపై దృష్టి సారిస్తే ప్రపంచ స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. *– ఖైరతాబాద్, జూన్ 19*

వివాహిత అదృశ్యం

శ్రీదేవి

జగద్గిరిగుట్ట, జూన్ 19: ఇంటి నుంచి వెళ్లిన మహిళ కనిపించకుండా పోయిన ఘటన జగద్గిరి గుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శంకర్ వివరాల మేరకు.. పాపిరెడ్డినగర్ బీబ్లాకులో సుబ్బారావు, శ్రీదేవి(50) దంపతులుంటా రు. ఎలాంటి సమాచారం లేకుండా శ్రీదేవి బుధవారం ఇంటి నుంచి బ యటకు వెళ్లింది. తిరిగి రాకపోవడం తో కుటుంబసభ్యులు గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో ఆమె భర్త సుబ్బారావు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

డిగ్రీ విద్యార్థిని..

సంధ్య

దుండిగల్, జూన్ 19: డిగ్రీ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన సూరా రం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రాజీవ్‌గృహకల్ప 57వ బ్లాక్ 17వఫ్లాట్‌లో నేనావత్ నారియా కుటుంబంతో ఉంటున్నాడు. తన కూతురు సంధ్య (20) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. మంగళవారం కుటుంబీకులు బయటికెవెళ్లి, పనులు ముగించుకొని ఇంటికొచ్చారు. ఇంటివద్ద సంధ్య కనిపించలేదు. సోదరుడు సురేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వర్సిటీ కలుపు నివారణ విభాగానికి దేశవ్యాప్త గుర్తింపు

ప్రతిభా పురస్కారం అందుకున్న డా.టి.పద్మజ


ప్రతిభాపురస్కారం అందుకుంటున్న డా.పద్మజ

వ్యవసాయ యూనివర్సిటీ, జూన్ 19 : అఖిల భారత కలుపు యాజమాన్య సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించిన సదస్సులో ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కలుపు యాజమాన్య విభాగం మొదటి అత్యుత్తమ పురస్కారం దక్కించుకుంది. ఒడిశా భువనేశ్వర్‌లో జరుగుతున్న ఈ సదస్సుకు, వర్సిటీకి చెందిన డా.టి.రామ్‌ప్రకాశ్, డా.టి.పద్మజలు హాజరైయ్యారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాలోని 24 కేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు హాజరైయ్యారు. ఒడిశా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.పి.కె రౌల్, డైరెక్టర్ ఆఫ్ వీడ్‌రిసెర్చ్ డా.జేకే మిశ్రాలు ఈ అవార్డును అందజేశారు. ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డా.పి.రఘురామిరెడ్డి, పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం సహా సంచాలకులు డా.మల్లారెడ్డిలు శాస్త్రవేత్తలను అభినందించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ప్రజల సమస్యలపై అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి

హిమాయత్‌నగర్, జూన్ 19: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి ఆయా శాఖల అధికారులకు సూచించారు. బుధవారం విఠల్‌వాడిలో పాదయాత్ర చేసి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట సర్కిల్-16 డీసీ మారు తీదివాకర్, ఈఈ ప్రేంరాజ్, ఏఎంహెచ్‌వో హేమలత, ఏఈ సబిత, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వేణుగోపాల్, జలమండలి మేనేజర్ మహేందర్‌రెడ్డి ,కాంగ్రెస్ నేతలు జి.రామన్ గౌడ్, మహేశ్, జాకీ, సర్ఫరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈడీ పరీక్షాతేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24, 26 తేదీల్లో జరుగనున్న ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెల 1, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇతర వివరాలకు www. osmania. ac.inలో చూసుకోవచ్చన్నారు.

నిత్య పరిశోధనతో కొత్త ఆవిష్కరణలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19: సమాజంలో వస్తున్న మార్పులను గమనించాలని, నిత్య పరిశోధనతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలని వర్సిటీ రెక్టార్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం జేఎన్‌టీయూహెచ్ ఎలక్ట్రానిక్స్ విభాగం, మ్యాథ్‌వర్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటేడ్ ఆధ్వర్యంలో 'లీడింగ్ ది వే.. నావిగేట్ ది ఎమర్జింగ్ ట్రెండ్స్ ఆఫ్ ఏఐ, ఎలక్ట్రాఫికేషన్ అండ్ ఐవోటీ ఇన్ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్' అంశంపై ఒక రోజు జాతీయ సదస్సును నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా విజయ్‌కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ వెంకటనర్సింహారెడ్డి, ఏఐ నిపుణులు రమణ అంచూరి, జాహిదావసీమ్, లక్ష్మీనారాయణ్, విజు రవిచంద్రన్, కోఆర్డినేటర్ ఎం.మాధవిలత హాజరైయ్యారు. పరిశ్రమ, విద్యాపరిశోధన, పర్యావరణ వ్యవస్థలో అర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, ఎలక్ట్రిఫికేషన్ అండ్ ఐవోటీ అభివృద్ధి, మెట్‌ల్యాబ్ అండ్ సిమ్‌లింక్ సాధనాలు ఏఐ, విద్యుదీకరణ అండ్ ఐవోటీలో పాఠ్యాంశాలు పరిశోధనలో ఆవిష్కరణలు, సాంకేతిన పురోగతులపై చర్చించారు. వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మణికొండ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారామ్ ధూళిపాళ, తదితరులు

మణికొండ, జూన్ 19: మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారామ్ ధూళిపాళ, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి షేక్ అరీఫ్ మొహమ్మద్‌లు కోరారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్, తదితర ప్రాంతాల్లో రోడ్లు వెడల్పు చేయాలని కోరారు. రోడ్లు చిన్నగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ స్తంభాలు సైతం సరిగ్గా లేవని.. వీటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టాలన్నారు. అంధకారంలో బస్తీలు, కాల నీలు ఉంటున్నాయని మహిళలు, చిన్నారులు రోడ్లపై నడవలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. రోడ్లు పూర్తిగా గోతులమయంగా మారాయని.. ఈ దారుల్లో ప్రయాణించాలంటే నరకయాతనగా ఉందని వాహనదారులు వాపోతున్నారన్నారు. నడిచేందుకు సైతం వీలులేకుండా రోడ్ల దుస్థితి ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇదే విషయాలను కమిషనర్‌కు వినతిపత్రం ద్వారా వివరించామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉపేంద్రనాథ్‌రెడ్డి, కోశాధికారి దిలీప్ కక్కడ్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలితో కలిసి పార్కుకు వెళితే..

వెంగళరావునగర్, జూన్ 19: సంతోషంతో స్నేహితరాలితో కలిసి పార్క్‌కు వెళ్లాడతను. ఆ ఆనందం ఎంతో సేపు నిలువలేది. ఏకాంతంగా ఉన్న సమయంలో ఇద్దరు ఆగంతకులు వచ్చి వారి ఫొటోలను తీసి బెదిరింపులకు గురిచేసి, దాడికి పాల్పడ్డారు. డబ్బు ఇవ్వకపోతే ఫొటోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తామని ఆగంతకులు భయపెట్టారు. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కృష్ణకాంత్ పార్క్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేటకు చెందిన గోపి ఓ సంస్థలో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో గోపి తన స్నేహితురాలితో కలిసి కృష్ణకాంత్ పార్క్‌కు వెళ్లాడు. నల్ల చొక్కా, నల్ల ప్యాంట్ ధరించిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వారి వద్దకు వచ్చి ఇద్దరి ఫొటోలు తీశారు. రూ.20 వేలు ఇవ్వాలని.. లేకుంటే ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి పరువు తీస్తామని భయపెట్టారు. తన వద్ద అంత డబ్బు లేదని.. తన బాబాయ్‌ని అడిగి డబ్బు ఇస్తానని గోపి చెప్పాడు. బాబాయ్‌కి ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఆ ఆగంతకుల ఫొటలు తీశాడు. దీంతో గోపి మెడపై దుండగులు దాడిచేసి, సెల్‌ఫోన్ లాక్కొని ఫొటోలను డెలిట్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

LOST ORIGINAL SHARE CERTIFICATE DOCUMENTS

VOORA KAMALA DEVI, W/o. Voora Jagan Mohan, Plot No: 19, Radhika Residency, Flat no:2, Road No:2, Womens Co-Op Housing Society, Road No:2, Jubilee Hills, Hyderabad - 500033, had lost the original share certificates of **ULTRATECH CEMENT LIMITED** (Single Certificate) **Folio No: 71056341 Certificate Nos: 119661 with Distinctive Nos: 35346256 to 35346267** Rs.10/- each Face Value, 12 shares and **LARSEN & TOUBRO LIMITED** (3 Certificates) **Folio No: 08945667 Certificate Nos: 119675, 469355 and 1372871 with Distinctive Nos: 6683